ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో గతంలో ఎప్పుడూ లేనంత గరిష్టంగా గ్యాస్ ఉత్పత్తి అవుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రస్తుతం 36.43 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాసు ఉత్పత్తి జరుగుతున్నట్లు పెట్రోలియం, సహజవాయు శాఖ వెల్లడించింది.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజీ , న్యూజిలాండ్, తైమూర్ లెస్టే దేశాల పర్యటన కోసం బయలుదేరి వెళ్లారు.
3. పారిస్ ఒలంపిక్స్ సందర్భంగా స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
4. పారిస్ ఒలంపిక్స్ లో ఈరోజు షట్లర్ లక్ష్యసేన్ కాంస్య పతకం కోసం పోటీపడతారు.

**PM - GAS PRODUCTION**

దేశంలో మునుపెన్నడూ లేనంతగా గ్యాస్ ఉత్పత్తి జరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని సాధించడంలో ఇంధన రంగంలో స్వావలంబన చాలా ముఖ్యమని ప్రధానమంత్రి అన్నారు. గ్యాస్ ఉత్పత్తి రంగంలో దేశం సరికొత్త రికార్డును సాధించిందని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌పై ప్రధాన మంత్రి స్పందించారు. 2020-21లో గ్యాస్ ఉత్పత్తి 28.7 బిలియన్ క్యూబిక్ మీటర్లు BCM ఉండగా, 2023-24లో 36.43 BCMకి పెరిగింది. 2026 నాటికి గ్యాస్ ఉత్పత్తి 45.3 BCMగా ఉండనుందని పెట్రోలియం శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో దేశ ప్రజల కు మోదీ సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు . గ్యాస్ ఉత్పత్తిలో ఈ రికార్డు తమ ప్రభుత్వ నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనమని ప్రధానమంత్రి అన్నారు.

NSD

## PREZ VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజీ, న్యూజిలాండ్, తైమూర్ లెస్తే దేశాల పర్యటన కోసం బయలుదేరి వెళ్లారు. ఈరోజు రాష్ట్రపతి ఫిజీలో పర్యటిస్తారు. ఇరు దేశాల మధ్య చారిత్రాత్మక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ పర్యటన ఉపకరిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పర్యటన సందర్భంగా ఫిజీ అధ్యక్షుడు కటోనీ వేరే, ప్రధానమంత్రి సిటివేని రాబుకా లతో ముర్ము ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం ఆ దేశ పార్లమెంట్ లో భారత సంతతి ప్రజలను ఉద్దేశిం రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈనెల 8వ తేదిన రాష్ట్రపతి న్యూజిలాండ్ చేరుకుంటారు. గవర్నర్ జనరల్ సిండో కీరో, ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లుక్సాన్ లతో ముర్ము సమావేశమవుతారు. ఆక్లాండ్ లో భారతీయులనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. వెల్లింగ్టన్ లో జరిగే అంతర్జాతీయ విద్యా సదస్సులో కూడా ముర్ము పాల్గొంటారు. ఆగస్టు 10న తైమూరు దేశ అధ్యక్షుడు జోసే రామోస్ హోర్తా, ప్రధానమంత్రి కేరాల గ్జానానాతో ద్రౌపది ముర్ము సమావేశమవుతారు.

NSD

## PARLIAMENT TODAY

లోక్‌సభలో ఈరోజు 2024-25 సంవత్సరానికి గానూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నియంత్రణలో ఉన్న నిధుల కోసం ఉన్న డిమాండ్‌లపై తదుపరి చర్చ నిర్వహిస్తారు. గోవా రాష్ట్రం అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్నిర్మాణ బిల్లు , 2024 ను లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, రాజ్యసభలో, చమురు క్షేత్రాల నియంత్రణ, అభివృద్ధి సవరణ బిల్లు, 2024 ను ప్రవేశపెడతారు. వ్యవసాయ శాఖ పనితీరుపై కూడా సభలో చర్చ జరగనుంది.

NSD

## CDS-CONFERENCE

న్యూఢిల్లీలో ఈ రోజు జరిగే అపెక్స్ లెవల్ ట్రై-సర్వీస్ ఫైనాన్షియల్ కాన్ఫరెన్స్ కు... చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అధ్యక్షత వహి స్తారు. సాయుధ దళాల ఆర్థిక సమస్యలలో సమన్వయాన్ని పెంపొందించే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ, కంట్రోలర్ జనరల్ డిఫెన్స్ అకౌంట్స్‌కు చెందిన సీనియర్ అధికారులు పాల్గొంటారు.

NSD

**MEA BANGLADESH ADVISORY**

బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా తదుపరి నోటీసు లు ఇచ్చే వరకు ఆ దేశానికి వెళ్లవద్దని విదేశీ వ్యవహారాల శాఖ భార త పౌరులకు సూచించింది. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఉన్న భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని , అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని కోరింది. అత్యవసర సేవల హెల్ప్‌లైన్ ద్వారా ఢాకాలోని భారత హైకమిషన్ తో కాంటాక్ట్ లో ఉండాలని సూచించింది. ఫోన్ నంబర్లు

+880 195 838 3679
+880 195 838 3680
+880 193 740 0591
NSD

**MUST ANNOUNCEMENT**

ఈ రాత్రి తొమ్మిదిన్నర గంటలకు 'నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రయత్నాలు ' అనే అంశంపై ఆకాశవాణి ద్విభాషా లైవ్ ఫోన్-ఇన్ ప్రోగ్రామ్ చర్చను నిర్వహిస్తుంది. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ , నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ CEO, NSDC ఇంటర్నేషనల్ MD వేద్ మణి తివారీతో చర్చలో పాల్గొంటారు. ఫోన్ నంబర్లు 011 – 234 210 50, 011 – 233 144 44, ద్వారా గానీ, WhatsApp నంబరు 9289 094 044 ద్వారగానీ, AskAir అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియా వేదిక X లో శ్రోతలు సందేహాలను అడగవచ్చు.

NSD

**HARYANA - MSP**

హర్యానాలో అన్ని పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ప్రకటించారు. కురుక్షేత్రలో బిజెపి 'విజయ్ శంఖనాద్' ర్యాలీని ఉద్దేశించి సైనీ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 14 పంటలను ఎంఎస్‌పితో కొనుగోలు చేస్తోందని అన్నారు . 133 కోట్ల రూపాయల విలువైన 'అబియానా' కాలువ నీటి పారుదల

ఛార్జీలను కూడా మాఫీ చేయాలని నిర్ణయించింది అని తెలిపారు . రైతులకు ఏటా 54 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చే 'అబియానా' విధానాన్ని కూడా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 2023కి ముందు రోహ్‌తక్ , నూహ్, ఫతేహాబాద్, సిర్సాలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న 137 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని వారంలోగా చెల్లిస్తామని సైనీ ప్రకటించారు.

NSD

**OLYMPICS - POSTAGE STAMPS**

పారిస్ 2024 ఒలింపిక్స్ ను పురస్కరించుకుని ... స్మారక పోస్టల్ స్టాంపులను విడుదల చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు స్టాంపులను విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొంది. ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా , కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా హాజరవుతారు. దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులు , క్రీడా ఔత్సాహికులను ప్రేరేపించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

NSD

**NEPAL-BHOTO JATRA**

నేపాల్ పటాన్‌లో భోటో జాత్రా వేడుక ముగిసింది. ఖాట్మండు లోయలో భోటో జాత్రాను ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగ కోసం ప్రజలు భారీ సంఖ్యలో పటాన్‌కు చేరుకుంటారు. ఇనుప మేకులు ఉపయోగించకుండా చెక్కతో చేసిన రథం పై వెదురు స్తంభాలు , చెట్ల కొమ్మల తో తయారు చే సిన 60 అడుగుల ఎత్తైన పిరమిడ్ ఆకారాన్ని ఊరేగిం చడంతో జవాలాఖేల్ వద్ద సంబరాలు ముగుస్తాయి. సాంప్రదాయం ప్రకారం ప్రజలకు రాటో మచింద్రనాథ్ భోటో అని పిలువబడే నేపాలీ వస్త్రాన్ని ప్రదర్శించారు. ఖాట్మండు లోయలో వర్షం , సంతానోత్పత్తికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుంటారు.

NSD

**OLYMPIC SCHEDULE**

పారిస్ ఒలింపిక్స్‌లో, ఈరోజు సాయంత్రం 6 గంటలకు పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్ లో లక్ష్య సేన్ మలేషియాకు చెందిన జి జియా లీతో తలపడనున్నా రు. నిన్న జరిగిన సెమీఫైనల్ లో డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్‌సెన్ తో 20-22, 14-21 వరుస గేమ్‌ల లో లక్ష్య సేన్ ఓడిపోయారు. కాగా, ఈ మ్యాచ్ తో ఒలింపిక్స్ సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ పురుష షట్లర్‌గా నిలిచారు. బ్యాడ్మింటన్‌లో భారత్‌కు ఒలింపిక్ పతకం సాధించిన ఇద్దరు మహిళా షట్లర్లు సైనా నెహ్వాల్ , పివి సింధు మాత్రమే. మధ్యాహ్నం జరిగే స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత క్రీడాకారులు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జీత్ సింగ్ ఆడతారు. మహిళల టేబుల్ టెన్నిస్ లో క్వార్టర్ ఫైనల్స్ లో స్థానం కోసం శ్రీజ అకుల, మనికా బాత్రా, అర్చన కామత్‌లతో కూడిన భారత జట్టు 16వ రౌండ్‌లో రొమేనియా జట్టు తో తలపడుతుంది. మహిళల 400 మీటర్ల రౌండ్ వన్ లో కిరణ్ పహల్ తలపడతారు. ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత అవినాష్ సేబుల్ , 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్ సెమీ ఫైనల్ లో తలపడతారు. మహిళల 68 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో నిషా దహియా ప్రీ క్వార్టర్స్ లో భారత్ క్యాంపెయిన్ ను ప్రారంభిస్తారు. సెయిలింగ్‌లో విష్ణు శరవణన్, నేత్ర కుమనన్ వరుసగా పురుషుల, మహిళల డింగీ ఈవెంట్‌లలో పాల్గొంటారు.

NSD

**IOC - GENDER TEST**

గత ఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇద్దరు మహిళా బాక్సర్లపై అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ ( IBA) నిర్వహించిన లింగనిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమైనవి , విశ్వసనీయత లేనివిగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ( IOC) ప్రకటించింది. ఈ పరీక్షలు చట్టబద్ధం కాదని , లోపభూయిష్టంగా పరీక్షలను నిర్వహించినట్లు IOC అధికార ప్రతినిధి మార్క్ ఆడమ్స్ విమర్శించారు. గురువారం జరిగిన రౌండ్- 16 వెల్టర్‌వెయిట్ పోరులో అంజెలా కారిని , ఖలీఫ్ మ్యాచ్ తర్వాత లింగ నిర్ధారణ వివాదం తీవ్రమైంది. ఖలీఫ్ విసిరిన భారీ పంచ్‌ల కారణంగా అంజెలా కారిని కేవలం 46 సెకన్లలో మ్యాచ్ నుండి వైదొలిగారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ కారినికి 50 వేల డాలర్లను ప్రైజ్ మనీగా చెల్లిస్తానని వాగ్దానం చేయడంతో, IOCతో కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది.

NSD

**CRICKET - INDIA-SRI LANKA**

శ్రీలంక కొలంబోలోని ఆర్. ప్రేమదాస మైదానంలో గత రాత్రి జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో శ్రీలంక 32 పరుగుల తేడాతో భారత్ పై గెలుపొందింది . 241 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 42.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది. ఈ విజయంతో శ్రీలంక మూడు మ్యాచ్‌ల వన్డే అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌లో 1-0 తో ఆధిక్యంలో నిలిచింది.

NSD

**SHUKLA MP-II 05.08.2024**

**OLYMPIC SCHEDULE**

Lakshya Sen will aim to add a fourth medal to India's tally as he will take on Malaysia's Zii Jia Lee in the bronze medal match of the men's singles in the Paris Olympics today at 6 PM IST. Lakshya failed to overcome Denmark's Viktor Axelsen in the semifinal clash yesterday and went down fighting 20-22, 14-21 in straight games, becoming the the first Indian men's shuttler to reach the Olympics semifinal. Saina Nehwal and PV Sindhu are the only two female shuttlers to win an Olympic medal for India in badminton. India will start their day with Maheshwari Chauhan and Anantjeet Singh Naruka competing in the skeet mixed team event at 12:30 PM IST. The Indian women’s table tennis team, featuring Sreeja Akula, Manika Batra, and Archana Kamath, will face Romania in the round of 16, aiming to secure a spot in the quarterfinals at 1:30 PM IST. In athletics, India will be represented by two athletes: Kiran Pahal, who will compete in the women’s 400m round 1, and Asian Games gold medallist Avinash Sable, who will strive to qualify for the 3000m steeplechase final later in the day. In wrestling, Nisha Dahiya will kick off India’s campaign in the women’s 68kg freestyle pre-quarters. In sailing, Vishnu Saravanan and Nethra Kumanan will continue their campaigns in the men’s and women’s dinghy events, respectively.

**JIGYASA/IANS/0508**

**SHUKLA MP-II 05.08.2024**

**CRICKET - INDIA-SRI LANKA**

In men's cricket, the host Sri Lanka defeated India by 32 runs in the

second match of the series at R. Premadasa Stadium in Colombo last night. Chasing a target of 241, India was bowled out for 208 in 42.2 overs. Skipper Rohit Sharma scored 64 off 44 balls but other Indian batters failed to play promising knocks. Jeffrey Vandersay picked six wickets for Sri Lanka. Earlier, opting to bat first, the hosts had posted 240 for the loss of nine wickets in the stipulated 50 overs. Washington Sundar was the best bowler for India, taking three wickets, and Kuldeep Yadav took two wickets. This victory gave Sri Lanka a 1-nil lead in the three-match One Day International bilateral series, as the first match had ended in a tie. Jeffrey Vandersay was adjudged Player of the Match.

**SHUKLA MP-I 05.04.2024**

**HARYANA - MSP**

Haryana Chief Minister Nayab Singh Saini has announced the procurement of all crops in the state at minimum support price (MSP). Addressing BJP's 'Vijay Shankhnad' rally in Kurukshetra, Mr Saini said, the state government is currently procuring 14 crops at MSP. He said, the state government has also decided to waive off outstanding canal water irrigation charges known as 'abiana' worth 133 crore rupees. Chief Minister said, BJP government has also decided to discontinued the 'abiana' system, which will benefit farmers to the tune of 54 crore rupees per annum. Mr Saini also announced the payment of pending compensation worth 137 crore rupees within a week to farmers who suffered crop damage because of natural calamity in Rohtak, Nuh, Fatehabad and Sirsa before 2023. This amount will be transferred to the accounts of the farmers. He said, now farmers will be allowed to buy a three-star motor from anywhere in the country for new tubewell connections. At present, only 10 companies of three-star motors are registered in the state. Chief Minister said, 40,000 posts will be filled in the government sector.

**Various Sources/0500**

**SHUKLA MP-II 05.08.2024**

**IOC - GENDER TEST**

The International Olympic Committee (IOC) has declared the gender tests conducted by the International Boxing Association (IBA) on two female boxers at last year’s World Championships as illegitimate and lacking credibility. IOC spokesperson Mark Adams openly criticized the tests, stating

that they are not legitimate. According to Adams, the tests themselves, the process of conducting them, and their ad hoc nature are all flawed and do not warrant a response. The controversy intensified after Khelif's dominant performance in the round-of-16 welterweight fight on Thursday against Angela Carini. Khelif's barrage of punches led Carini to withdraw just 46 seconds into the match, sparking a social media frenzy. The IBA's response, promising to pay Carini 50,000 dollars in prize money, further fueled the ongoing dispute with the IOC. Amid the escalating tensions, IOC President Thomas Bach accused the IBA of launching a defamation campaign against the Olympic body. Both Khelif and Lin have now reached the semifinals in their respective weight categories in Paris.

**CB/SUDHIR/IANS/0425**

**SHUKLA :: HK MP-I 05.08.2024**

**MUST ANNOUNCEMENT**

In our bilingual live phone-in programme "Public Speak" at 09.30 pm tonight, we will bring an insightful discussion on 'Government's efforts for Skilling India'. We will be joined in our studios by Mr. Atul Kumar Tiwari, Secretary, Ministry of Skill Development and Entrepreneurship, and Ved Mani Tiwari, CEO, National Skill Development Corporation and MD, NSDC International. During the program, listeners will have the opportunity to pose questions to our experts regarding various skilling opportunities provided by the government and how they can access it. To participate, simply dial the telephone numbers 011 - 23421050 and 011 - 23314444, 9:30 PM onwards tonight. Alternatively, you can also send your queries via WhatsApp to the number 9289094044 or post your questions on X with the hashtag AskAir.

**TALKS UNIT/MAIL/0421 CB/SUDHIR/NET/0419**

**SHUKLA MP-I 05.08.2024**

**MEA BANGLADESH ADVISORY**

External Affairs Ministry has strongly advised Indian nationals against traveling to Bangladesh till further notice in view of ongoing developments in the neighbouring country. In its advisory, the Ministry has urged all Indian nationals presently in Bangladesh to exercise extreme caution and restrict their movements. They have been asked to remain in contact with the High Commission of India in Dhaka through their emergency phone numbers. These are -

+8801958383679

+8801958383680

+8801937400591

**CB/Suparna/Mail/0414**

**SHUKLA MP-I 05.08.2024**

**PARLIAMENT TODAY**

Lok Sabha is scheduled to take up further discussion today on Demands for Grants under the control of the Ministry of Health and Family Welfare for 2024-25. The Readjustment of Representation of Scheduled Tribes in Assembly Constituencies of the State of Goa Bill, 2024 is likely to be introduced in the Lok Sabha. In Rajya Sabha, The Oilfields (Regulation and Development) Amendment Bill, 2024 is scheduled to be introduced. The House is also slated to take up discussion on the working of Agriculture Ministry.

**CB/Suparna/0410**

**SHUKLA MP-I 05.08.2024**

**OLYMPICS - POSTAGE STAMPS**

Central Government has announced that it will release a set of commemorative postage stamps to celebrate the Paris 2024 Olympics. In a social media post, the Department of Posts stated that the stamps will be released today at 12 p.m. Union Communications Minister Jyotiraditya Scindia and Union Minister of Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya will attend the event. The Ministry of Communications said that the release of the stamp will symbolize India's enthusiasm and support for the Olympics and its athletes. The government further emphasized that this initiative not only celebrates the Olympics but also aims to inspire young athletes and sports enthusiasts across the country.

**CB/SUDHIR/IANS/0405 Various Sources/0358**

**SHUKLA MP-I 05.08.2024**

**CDS-CONFERENCE**

Chief of Defence Staff, General Anil Chauhan will chair an apex level Tri-Service Financial Conference in New Delhi today. The conference is aimed at enhancing cohesion and synergy in financial issues of the Armed Forces and will see the participation of senior officials from Ministry of Defence, Controller General Defence Accounts among others. The conference is being coordinated by Headquarters of the Integrated Defence Staff. It is aligned with the objectives set for the ongoing drive on integration and jointness in the Armed Forces. During the conference, discussions are scheduled on aspects of Understanding the Perspectives of

various stakeholders in Defence Finance and Finding Solutions to challenges faced in defence procurements. The Financial Advisor (Defence Services) and Director General (Acquisitions) will also give specific talks on the roles and actions undertaken by their organisations in expeditious procurement.

**CB/PALLAVI/0335**

**SUDHIR::SUSHMA NP-II `04.08.2024**

**NEPAL-BHOTO JATRA**

With the celebration of Bhoto jatra in Patan, the longest jatra in Nepal comes to an end. Bhoto Jatra is a public holiday in Kathmandu Valley as people from across the valley arrive in Patan to participate in the celebration. It is a part of the month-long chariot procession of Rato Machhindranath Jatra. It originates at Pulchowk where a chariot made of wood without the use of iron nails is created and the procession ends at Jawalakhel. In Bhoto Jatra a bejewelled Nepali vest called bhoto of Rato Machindranath is displayed to the public as per tradition. Bhoto Jatra relates the incident of finding the real owner of a divine vest that was gifted to a farmer by a serpent king. A 60-foot tall spire fabricated from bamboo poles and tree branches is raised and it is carried by the wooden chariot. Rato Machchindranath is worshipped by the devotees and they offer eggs, savoury delicacies, fruits and flowers to the deity. People play music from traditional Nepali instruments and dance to the tune in groups. A fair is organised in Jawalakhel marking Bhoto Jatra. This festival is the symbol of rain and fertility in Kathmandu Valley.

**Sweta Singh/Kathmandu/Mail/2335 hrs**

**SHUKLA MP-I 05.08.2024**

**PM - GAS PRODUCTION**

Prime Minister Narendra Modi has hailed the record gas production in the country and said self-reliance in the energy sector is very important in achieving the resolve of a developed India. His remarks came in response to a post by Petroleum Minister Hardeep Singh Puri stating that the country has achieved a new record in the field of gas production. The gas production in 2020-21 was 28.7 BCM and increased to 36.43 BCM in 2023-24. The data shared by the Union Minister projected that the gas production in 2026 will be 45.3 BCM. In a post on social media, Mr Modi said, congratulated the people of the country for this achievement. He said, this record in gas production is a direct proof of our commitment in this direction.

**SHUKLA MP-I 05.08.2024**

**PREZ VISIT**

President Droupadi Murmu has left on a three-nation visit to Fiji, New Zealand and Timor-Leste. President Murmu will visit Fiji on the first leg of the visit from today till 7th August. External Affairs Ministry said the visit will give further impetus to the historic ties between the two countries. During this vsiit, President Murmu will hold bilateral meetings with Fiji President Katonivere and Prime Minister Sitiveni Rabuka. President Murmu is scheduled to address the Fijian Parliament and interact with the Indian diaspora there. India has been a strong development partner of Fiji. President Murmu will visit New Zealand on 8th and 9th August on the second leg of her tour. She will hold a bilateral meeting with Governor General Cindy Kiro and meet Prime Minister Christopher Luxon. President Murmu will also address an International Education Conference in Wellington and address teh Indian diaspora in Auckland. On the last leg of the tour, President Murmu will visit Timor-Leste on 10th August and hold a bilateral meeting with President José Ramos-Horta. Prime Minister of Timor-Leste, Kay Rala "Xanana” Gusmão will call on President Murmu.

**CB/Suparna/0635**